प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

**संचार विभाग**, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

**తేది : 13/06/2024**

## గుజరాత్ అంబుజా సహకార బ్యాంకు లిమిటెడ్,అహమ్మదాబాద్ గుజరాత్ , పై భారతీయ రిజర్వు బ్యాంకు ఆర్థిక జరిమానా ( పెనాల్టీ ) విధింపు.

పట్టణ సహకార బ్యాంకుల లో తమ డైరెక్టర్లకు ఇవ్వదలచిన రుణాల విషయములోను , డైరెక్టర్లు హామిదారులుగా/ ష్యూరిటి దారులుగా వున్నప్పుడు పాటించవలసిన నిబంధనలను ఉల్లంఘించి నందులకు,మరియు వారికి వారి బంధువులకు లాభము చేకుర్చే సంస్థలకు/కంపెనీలకు రుణాలు ఇచ్చేటప్పుడు, "తమ డైరెక్టర్లకు ఇవ్వదలచిన రుణాల విషయములోను , డైరెక్టర్లు హామిదారులుగా/ ష్యూరిటి దారులుగా వున్నప్పుడు పాటించవలసిన నిబంధనలు-వివరణ ను ఉల్లంఘించినందుకు, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47A(1)(c),{సెక్షన్ 46(4)(I)మరియు సెక్షన్ 56 తో కలిపి చదువుకొనేది}ని ఉల్లంఘించినందుకు గుజరాత్ అంబుజా సహకార బ్యాంకు లిమిటెడ్,అహమ్మదాబాద్ గుజరాత్ పై, భారతీయ రిజర్వు బ్యాంకు తమ ఉత్తర్వు తేది 28 మే ,2024 ద్వారా ఆర్థిక రు.1 .00 లక్ష ( అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమె ) ఆర్థిక జరిమానా ( పెనాల్టీ ) విధించింది.

ఈ బ్యాంకు యొక్క 31-03-2023 తేది నాటి ఆర్థిక పరిస్థితి ప్రామాణికముగా రిజర్వు బ్యాంకు వారు చట్ట బద్ధ తనిఖీ నిర్వహించారు. ఈ విషయాలపై తనిఖీ నివేదికలోని అంశాల లో భారతీయ రిజర్వు బ్యాంకు వారి ఆదేశాల ఉల్లంఘన జరిగినదని, భారతీయ రిజర్వు

బ్యాంకు  ఈ బ్యాంకుపై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వ వలసినదిగా బ్యాంకు కు నోటీసు ఇవ్వడమైనది.

ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్న మీదట,రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్దమైన ఆదేశాల ఉల్లంఘున జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక పరమైన జరిమానాను విధించడమైనది.

చట్టబద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరుబ్యాంకు తమఖాతాదారులతో చేసుకున్న ఒప్పందాలు లేదా లావాదేవీల ప్రామాణికతలకు సంబంధించినది కాదు. ఈ ఆర్థిక జరిమానా విధింపు, భారతీయ రిజర్వు బ్యాంకు ముందు ముందు తీసుకోబోయే చర్యలకు ఆటంకము కాబోదు

**(పునీత్ పంచోలీ)**

చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రిక ప్రకటన: 2024 -25/499**